క్లుప్తంగా

గోనెగండ్లకు చేరిన ఎల్లెల్సీ నీరు



ఎల్లెల్సీ వద్ద గంగపూజ చేస్తున్న ఏఈ, వైఎస్సార్‌సీపీ నాయకులు

గోనెగండ్ల : తుంగభద్ర దిగువ కాలువ గోనెగండ్ల సెక్షన్‌కు శుక్రవారం ఉదయం 130 క్యూసెక్కుల నీరు చేరాయి. గోనెగండ్లలోని ఎస్కేప్ ఛానల్ వద్ద ఏఈ ఉదయ్ భాస్కర్‌తో కలిసి, వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ కో ఆప్షన్ మెంబర్ బందెనవాజ్ గంగపూజ పూజ చేసి జలహారతి చేపట్టారు. గోనెగండ్ల సెక్షన్ దిగువ కాలువ ద్వారా తాగునీటి అవసరాలకు గోనెగండ్ల, అలువాల గ్రామాల్లోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపుతున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే కోడుమూరు పట్టణానికి తాగు నీటి కోసం నీటిని దిగువ కాలువకు వదిలినట్లు ఇరిగేషన్ ఏఈ తెలిపారు. ప్రస్తుతం తాగునీటి అవసరాల కోస మే నీళ్లు వచ్చాయని స్పష్టం చేశారు. ఎవరైన జలచౌర్యానికి పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గోవింద్, ఉరుకుందు, పద్మనాభం, ఉస్మాన్, మాబువలి తదితరులు పాల్గొన్నారు.

పనివేళల్లోనే విద్యుత్ సమస్యల పరిష్కారం

ఆలూరు రూరల్: విద్యుత్ ఉద్యోగులు ఈ నెల 4 నుంచి 7వ తేదీ వరకు వర్క్ ఆఫ్ రూల్ పాటిస్తున్న కారణంగా ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తామని ఆలూరు విద్యుత్ ఏఈ లోకేష్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జూన్ 27వ నుంచి విద్యుత్ సంస్థతో పోరాటం చేస్తున్నారని.. సాయంత్రం 5 తర్వాత విద్యుత్ సేవల్లో అంతరాయం ఏర్పడితే మరమ్మతులు చేయరని పేర్కొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి

మద్దికెర : రాష్ట్ర ప్రభుత్వం పొదుపు మహిళలకు కల్పించే సబ్సిడీ పథకాలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగాలని ఏపీఎం మధుబాబు అన్నారు. శుక్రవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండలంలోని పొదుపు గ్రామైక్య సంఘం లీడర్లు, వీఓఏలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

6,440 ధ్రువపత్రాల పంపిణీ

మద్దికెర : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన జగనన్న సురక్ష పథకం ద్వారా మండలంలోని ఆయా గ్రామాలలోని 9 సచివాలయాల పరిధిలో 6,440 మందికి 11 రకాలు ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి శుక్రవారం తెలిపారు. వివిధ రకాల పత్రాలు కావాలని 6,735 మంది వలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. వాటిని పరిశీలించి అర్హత కలిగిన వారిని గుర్తించి అందజేయడం జరిగిందన్నారు.

కండ్ల కలకపై అవగాహన

మద్దికెర : వాతావరణంలో మార్పులు వల్ల సంభవించే కండ్ల కలకపై ఆదర్శ పాఠశాలలోని వసతి గృహంలో విద్యార్థులకు ప్రభుత్వ వైద్యాధికారి నగేష్, హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్‌బాషా శుక్రవారం అవగాహన కల్పించారు. తగు జాగ్రత్తలు పాటిస్తూ కళ్లు మంచినీటితో శుభ్రపరుస్తూ తీవ్రతను బట్టి దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని గానీ,కంటి వైద్యుల్ని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వార్డెన్ ఉషారాణి, ఏఎన్ఎం అంజలి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసుల నమోదు

కృష్ణగిరి: మండల పరిధిలోని టి.గోకులపాడు గ్రామంలో ఈ నెల 2న ఇరు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో ఇరువురిపై శుక్రవారం కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. గ్రామంలోని ఉప్పరి గిడ్డయ్య, బోయ పూల చిన్న సుంకన్న కుటుంబాల మధ్య ఇంటి వద్ద ఉన్న ఖాళీ స్థలంలో ముళ్ల కంప పాతారనే విషయంపై మాట మాట పెరిగి ఘర్షణకు దారి తీసిందన్నారు. ఈ ఘర్షణలో ఇరువురు గాయపడ్డారన్నారు.

ఆర్థిక సాయం

వెల్దుర్తి: కృష్ణగిరి మండల సీనియర్ పాత్రికేయుడు, వెల్దుర్తి పట్టణానికి చెందిన నాగయ్య జూలై 4న గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. ఇంటి పెద్ద దిక్కు కోల్పోయి కష్టాల్లో ఉన్న నాగయ్య కుటుంబాన్ని తమ వంతుగా ఆదుకునేందుకు కృష్ణగిరి, వెల్దుర్తి మండల పాత్రికేయులు ముందుకు వచ్చారు. కృష్ణగిరి మండల పాత్రికేయులు తాము స్వయంగా, దాతల సహాయంతోను సేకరించిన రూ.60వేలను, వెల్దుర్తి పాత్రికేయులు రూ.11వేలను శుక్రవారం వెల్దుర్తిలోని నాగయ్య కుటుంబానికి అందించారు.

నర్సరీలకు అనుమతి తప్పనిసరి

గోనెగండ్ల : నర్సరీల నిర్వాహకులు ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా పొందాలని ఉద్యాన శాఖ జిల్లా అధికారి రామాంజినేయులు తెలిపారు. శుక్రవారం ఆయన మండల కేంద్రం గోనెగండ్లలోని కూరగాయల నర్సరీలను ఉద్యానవన శాఖ అధికారిణి శ్రీవాణితో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేని పక్షంలో యజమానిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం హెచ్. కైరవాడి గ్రామంలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

అన్నదాత అభివృద్ధికి అవిరాళ 'కృషి'

- వ్యవసాయ రంగంలో కేవీకే నూతన ఒరవడి
- సంప్రదాయ వ్యవసాయానికి సాంకేతిక దన్ను
- నూతన వంగడాల సృష్టి
- రాష్ట్రస్థాయిలో ఉత్తమ పరిశోధన కేంద్రంగా గుర్తింపు



వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

ఎమ్మిగనూరు: సంప్రదాయ వ్యవసాయానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ అన్నదాత అభివృద్ధికి బనవాసి 'కృషి విజ్ఞాన కేంద్రం విశేష సేవలందిస్తోంది. జిల్లాలోని వ్యవసాయ నిపుణులతో కలసి మెరుగైన వంగడాలు సృష్టిస్తూ వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా చేసేందుకు 'కృషి' చేస్తూ ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డును సొంతం చేసుకుంది బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం. అలాగే జాతీయ స్థాయిలోనూ ప్రశంసలు పొందుతోంది.

ఉత్తమ శోధనలకు అవార్డులు

ఎమ్మిగనూరు మండలం బనవాసి వద్ద ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, భారత వ్యవసాయ పరిశోధనా మండలి సంయుక్త ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రాన్ని అక్టోబర్ 31, 2010వ సంవత్సరంలో స్థాపించారు. కేవీకే (కృషి విజ్ఞాన కేంద్రం)లో ఏడుగురు శాస్త్రవేత్తలు, 9 మంది బోధనేతర సిబ్బంది సేవలందిస్తున్నారు. సస్య రక్షణ, సస్య ఉత్పత్తి, విస్తరణ, పశు విజ్ఞానం, ఉద్యాన విభాగం, గృహ విజ్ఞాన విభాగ శాస్త్రవేత్తలు మరియు కార్యక్రమ సమన్వయకర్త రైతులకు సేవలందిస్తున్నారు. రైతులకు మెరుగైన సూచనలిస్తూ, నూతన వంగడాలు సృష్టిస్తూ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. అందుకు ప్రతిఫలంగా ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం 2018-2019 సంవత్సరానికి రాష్ట్ర స్థాయి ఉత్తమ పరిశోధనా కేంద్రంగా ఎంపిక చేసింది. అలాగే భారత వ్యవసాయ పరిశోధనా మండలి నుంచి 6 ప్రశంసా పత్రాలను అందుకుంది.

11 పంటలలో 35 నూతన వంగడాల సృష్టి

కేవీకే గత పది సంవత్సరాలలో 11 పంటలలో 35 నూతన వంగడాలను రైతులకు పరిచయం చేసి దాదాపు దత్తత గ్రామాలలో 5,954 హెక్టార్లతో పాటు జిల్లాలో 2.0 లక్షల హెక్టార్లలో వాటిని పండించే విధంగా కృషి చేస్తోంది. అలాగే పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు, మిరపలో వైరస్ తెగుళ్ల నివారణకు, రసం పీల్చే పురుగుల నివారణకు సమగ్ర సస్య రక్షణా విధానాలను దాదాపు 20,000 హెక్టార్లలో అవలంబించే విధంగా రైతులను చైతన్య పర్చింది. మూడు రైతు సహకార సంఘాలను ఏర్పాటు చేసి వాటి బలోపేతం చేస్తున్నారు.

రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం

32,000 మంది రైతుల డేటా బేస్ ఏర్పాటు చేసి వారికి నిత్యం వ్యవసాయ అనుచర సమాచారాన్ని సంక్షిప్త సందేశాల ద్వారా పంపుతున్నారు. అలాగే మూడు మొబైల్ యాప్‌లను తయారు చేసి 15,000 పైచిలుకు రైతులు వినియోగించుకునేలా చేశారు.17 మందిని ఔత్సాహికులను ఎంపికే చేసి వారికి స్వయం ఉపాధికల్పించడం, 22 మంది రైతులను విత్తనోత్పత్తిదారులుగా తయారుచేశారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించి రైతులు పండించే పంటలకు సేంద్రియ ఉత్పత్తులుగా ధ్రువీకరణ పత్రాలను అందివ్వడం జరుగుతోంది. పదేళ్లలోనే 223 లక్షల విలువైన వివధ రకాల ప్రాజెక్టులను అమలు పరచి వాటి ఫలితాలను రైతులకు అందివ్వడం జరిగింది. 12 వాట్సాప్ గ్రూపుల ద్వారా దాదాపు 5,000 మంది రైతులకు ఎప్పటికప్పుడు వారికి కావాల్సిన సమాచారాన్ని ప్రతి రోజు అందివ్వడం జరుగుతుంది.

కేవీకే ముఖ్య ఉద్దేశాలు

క్షేత్ర స్థాయి, ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాలను నిర్వహించడం, రైతులకు, మహిళలకు, గ్రామీణ యువతకు , విస్తరణాధికారులకు శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయటం జరుగుతోంది. నాణ్యమైన విత్తనోత్పత్తి చేపట్టి రైతులకందించడం, జ్ఞాన వనరుల కేంద్రంగా పని చేయడం, దీర్ఘకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాల ద్వారా ఉపాధి కల్పించడం వంటి కార్యక్రమాలు చేపడుతోంది.

కేవీకేలో ప్రదర్శనా క్షేత్రాలు

మిశ్రమ వ్యవసాయ విధానాలు, ఉద్యాన పంటలు, పళ్లతోటలు, వానపాములు, ఎరువు తయారీని ప్రోత్సహించడం, షేడ్‌నెట్‌లో నారు పెంపకం, పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకంలో మెలకువలు తెలియజేస్తున్నారు. ఉద్యాన పంటల పెంపకం, పచ్చి గడ్డి రకాల ప్రదర్శనా క్షేత్రం, భూసార పరీక్షల కేంద్రం , విలువ ఆధారిత ఉత్పత్తుల తయారు కేంద్రం, చిరుధ్యానాల ప్రాసెసింగ్, అజల్లా యూనిట్‌లను ఏర్పాటు చేసి ఔత్సాహికులను అభివృద్ధి పరచడం చేస్తున్నారు.

వ్యవసాయం పండుగలా మారాలి



వాతావరణం, సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు పంటలు సాగుచేయాలి. వ్యవసాయంతో పాటు దాని అనుబంధ రంగాలను అభివృద్ధి చేసేందుకు కేవీకే శాస్త్రవేత్తలు నిరంతరం శ్రమిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకం, సంక్షేమ పథకాలకు వ్యవసాయ పరిశోధనలు ఫలించి వ్యవసాయం పండుగలా మారాలి.

– డాక్టర్ పి. సుజాత,కేవీకే ప్రధాన శాస్త్రవేత్త

రాష్ట్రంలో వివక్ష లేని పాలన





వృద్ధురాలితో ముచ్చటిస్తున్న మంత్రి గుమ్మనూరు, పార్టీలో చేరిన వారికి కుండువా కప్పుతున్న మంత్రి

- కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం
- వందవాగిలిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

హొళగుంద: వివక్ష లేని పాలన, అందరూ మనవాళ్లే అనే భావనతో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, పార్టీ నియోజకవర్గ నాయకుడు నారాయణస్వామితో కలిసి వందవాగిలి గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ షఫివుల్లా, సింగిల్ విండో చైర్మన్ మల్లికార్జున ఆధ్వర్యంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు ఇంటింటికీ తిరిగి నాలుగేళ్లలో ప్రభుత్వ పథకాల నుంచి వారు పొందిన లబ్ధిని వివరించారు. అలాగే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వందవాగిలి గ్రామానికి నాలుగేళ్లలో సంక్షేమ పథకాలు, బీమా, ఇతర పథకాల ద్వారా రూ.17 కోట్ల 66 లక్షల 44 వేలు ఖర్చు చేశామన్నారు. కార్యక్రమంలో ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో బసవన్న ఆలయ నిర్మాణానికి మంత్రి గుమ్మనూరు జయరాం రూ.2 లక్షలు విరాళం ఇచ్చారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ రాజగోపాల్‌రెడ్డి, ఆయన కుమారుడు తిమ్మారెడ్డి, అనుచరులు శుక్రవారం వందవాగిలికి వచ్చిన మంత్రి గుమ్మనూరు జయరాం సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. టీడీపీకి చెందిన ఈయన గత కొన్నేళ్లుగా స్తబ్దుగా ఉంటున్నారు. సీఎం జగనన్న చేస్తున్న పాలన, రైతులకు, ప్రజలకు ఆయన ద్వార అందుతున్న మేలును చూసి పార్టీలో చేరినట్లు రాజగోపాల్‌రెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ మల్లికార్జున, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ షఫివుల్లా, నాయకులు ఈశా, మేలగిరి, జయప్ప, ఎంపీటీసీ లక్ష్మికాంత్‌రెడ్డి, నాగప్ప, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ కోర్సు ప్రారంభం

ఆలూరు: బడుగు, బలహీనవార్గలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఆర్థిక, సమాజికరంగాలలో రాణించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అవకాశాలు కల్పిస్తున్నారని మంత్రి గుమ్మనూరు జయరాంఅన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉచితంగా కంప్యూటర్ కోర్సును ప్రిన్సిపాల్ శంకర్‌ప్రసాదుతో కలిసి ప్రారంభించారు.

ఓటరు జాబితా సర్వే పరిశీలన



వెల్దుర్తిలో ఓటరు సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ మోహన్‌దాస్

వెల్దుర్తి: మండల కేంద్రంలో బీఎల్ఓ విజయ్, మండల పరిధిలోని బొమ్మిరెడ్డిపల్లెలో బీఎల్ఓ వాణి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఓటరు జాబితా సవరణ సర్వేను శుక్రవారం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ మోహన్‌దాస్ పరిశీలించారు. ఓటరు కుటుంబాలతో మాట్లాడారు. తమ ఇంట్లో ఓట్లకు సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని బీఎల్ఓలకు అందించాలని సూచించారు. సర్వే పారదర్శకంగా చేపట్టాలని బీఎల్ఓలను ఆదేశించారు. డీటీ ప్రసాద్‌రాజు, ఆర్ఐ మస్తాన్ ఉన్నారు.

గోనెగండ్ల : మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కొత్తగా ఓటు హక్కు నమోదు చేస్తామని తహసీల్దార్ వేణుగోపాల్ తెలిపారు. మండల కేంద్రం గోనెగండ్లలోని 234, 236, 237 పోలింగ్ బూత్‌ల పరిధిలో శుక్రవారం బీఎల్ఓలు నిర్వహించిన ఓటర్ల సర్వేలో తహసీల్దార్ పాల్గొన్నారు. వీఆర్వో కిషోర్ పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

కృష్ణగిరి: మండలం అభివృద్ధి చెందాలంటే అధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే సాధ్యమవుతుందని ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ విశ్వమోహన్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత అందిరిపై ఉందన్నారు. జిల్లాలో వెనుకబడిన మండలంగా పేరున్న కృష్ణగిరి ఈ ఐదేళ్లలో అభివృద్ధి చేసి చూపిస్తున్నామన్నారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకవస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో మండల కో–ఆప్షన్ సభ్యుడు నక్క షాలు, పీఆర్ ఏఈ అబ్దుల్‌వహీద్, ఏఓ వెంకటేశ్వరు పాల్గొన్నారు.

మలేరియాపై అప్రమత్తంగా ఉండాలి

గోనెగండ్ల : ప్రస్తుత సీజన్‌లో మలేరియా వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి నూకరాజు అన్నారు. శుక్రవారం మలేరియా అధికారులు మండల కేంద్రం గోనెగండ్లలో పర్యటించారు. ఇళ్ల దగ్గర నీటి నిల్వలు చేసుకున్న గచ్చులు, డ్రమ్ములను పరిశీలించారు. నీరు రెండు రోజుల కంటే ఎక్కువగా నిలువ ఉంచరాదని మహిళలకు సూచించారు. అందులో దోమలు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. డివిజన్ మలేరియా అధికారి సాయిబాబా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పుల్లగుమ్మి పోస్టు మాస్టర్ పదవీ విరమణ



పోస్టుమాస్టర్ శివారెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

వెల్దుర్తి: 42 ఏళ్లుగా బ్రాంచ్ పోస్టు మాస్టర్‌గా సేవలందించిన పుల్లగుమ్మి బ్రాంచ్ పోస్టుమాస్టర్ బత్తుల వెంకట శివారెడ్డి శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఈ మేరకు రామళ్లకోట సబ్‌పోస్టాఫీసులో సబ్ పోస్టు మాస్టర్ రమేశ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బ్రాంచ్ పోస్టుమాస్టర్లు సుంకన్న, ఇదురుసాహెబ్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆక్రమణపై ఫిర్యాదు

ఆలూరు రూరల్: మండల పరిధిలోని తుంబళబీడు మండల పరిషత్ పాఠశాల గదులను 2006 సంవత్సరంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్, స్థల దాత లక్ష్మన్న ఆక్రమించుకున్నారు, ఆ స్థలాన్ని తిరిగి పాఠశాలకు ఇప్పించాలని కోరుతూ ఆలూరు ఎంఈఓ కోమలాదేవి, ఎంఈఓ-2 చిరంజీవి రెడ్డి జిల్లా కలెక్టర్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. అలాగే జిల్లా విద్యా శాఖ అధికారికి, మండల తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారికి, ఆలూరు ఎస్ఐకి రాతపూర్వకంగా తెలియజేశామన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి

ఎమ్మిగనూరురూరల్: పాఠశాలలో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల అధ్యక్షుడు గొల్ల కేశన్న అన్నారు. శుక్రవారం కడిమెట్ల ఎంపీపీ మెయిన్ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు నాగేంద్రకుమార్, సోమప్ప, లక్ష్మణ్ పదోన్నతులు పొంది బదిలపై వెళ్లారు. హెచ్ఎం నరసింహులు ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. సర్పంచ్ పెద్దమారెప్ప, పీఎంసీ చైర్మన్ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

అవయవదానంపై అవగాహన

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని బనవాసి జవహర్ నవోదయ విద్యాలయంలో శుక్రవారం అవయవ దాన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యాలయ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ చందిరన్ విద్యార్థులకు అవయవ దానంపై అవగాహన కల్పించారు.

- ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి
- తుగ్గలిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

తుగ్గలి: రాష్ట్రంలో ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. తుగ్గలిలో శుక్రవారం మూడో రోజు వైఎస్సార్‌సీపీ నాయకులు విజయలక్ష్మి, మోహన్‌రెడ్డి, చంద్రశేఖరరెడ్డితో కలిసి 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమం, అభివృద్ధిని విస్మరించిన టీడీపీ నేతలు ఇప్పుడు ప్రజా సమస్యలు, ప్రాజెక్టులు అంటూ రాద్ధాంతం చేయడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు.

చిరుధాన్యాల సాగుపై ఆసక్తి చూపాలి

పత్తికొండ రూరల్ : చిరుధాన్యాల సాగుపై రైతులు ఆసక్తి చూపాలని ఏఓ వెంకట్రాముడు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హోసూరు గ్రామంలో ఆత్మ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్టు అధికారులు హేమలత, మాధురి, స్వప్న, ఏఈఓ రియాజ్‌బాషా పాల్గొన్నారు.

జగనన్న తోడుకు దరఖాస్తు చేసుకోండి

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలోని వీధి వ్యాపారులు (తోపుడు బండ్లు, కాలినడకన విక్రయించుకునేవా రు, రోడ్డుపై చిన్న వ్యాపారాలు) ప్రధాన మంత్రి స్వనిధి, జగనన్న తోడు పథకాల కింద రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి శుక్రవారం కోరారు. ఆసక్తి వున్న వారు స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా విభాగంలో దరకాస్తులు చేసుకోవాలని సూచించారు.

సారా విక్రేతల అరెస్ట్

వెల్దుర్తి: పట్టణానికి చెందిన సారా విక్రేతలు నాయుడు, సునీతలను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. కోడుమూరు సెబ్ అధికారుల బృందం, తాము సంయుక్తంగా జరిపిన దాడులలో నిందితుల వద్ద నుంచి 25లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి డోన్ కోర్టులో హాజరుపరిచినట్లు వెల్లడించారు.

శ్మశాన వాటికలో ముళ్లపొదల తొలగింపు

ఆలూరు: దేవనకొండ మండలంలోని తెర్నెకల్ గ్రామ బీసీ శ్మశానవాటికలో ముళ్ల పొదలు పెరగడంతో మృతదేహాలను ఖననం చేసేందుకు ఇబ్బందిగా మారింది. గ్రామ సర్పంచ్ అరుణకుమార్.. గ్రామ పెద్దల సహకారం శ్మశానంలో ముళ్లపొదలను తొలగించి, చదును చేయించారు. ఎంపీటీసీ సభ్యుడు నామాల శ్రీను, పంచాయతీ కార్యదర్శి రాముడు తదితరులు ఉన్నారు.

మొక్కలు నాటండి

కృష్ణగిరి: మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచుదామని సర్పంచ్ గిరిబాబు పిలుపునిచ్చారు. జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా ఎస్‌హెచ్ ఎర్రగుడి - మన్నెకుంట గ్రామాల ప్రధాన రహదారిలో శుక్రవారం మొక్కల నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పెద్దహోతూరు ఉప సర్పంచ్‌గా మునెమ్మ



ఆలూరు రూరల్: పెద్ద హోతూరు గ్రామ ఉప సర్పంచ్‌గా పందికోన మునెమ్మను శుక్రవారం 9 మంది వార్డు సభ్యులు ఎంపీడీఓ అల్లబకాష్, ఈఓపీఆర్డీ ప్రకాష్ నాయుడు సమక్షంలో ఎన్నుకున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి వారి ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక సచివాలయంలో చేతులెత్తే పద్ధతిన ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించారు. ఉన్నతాధికారులకు తీర్మానం కాపీని పంపామని, వారి నుంచి ఆదేశాలు వస్తే మునెమ్మను తాత్కాలిక సర్పంచ్ బాధ్యతలు అప్పగిస్తామని పంచాయతీ కార్యదర్శి రమేష్ చెప్పారు.

ఈశ్వరరెడ్డికి నివాళి

తుగ్గలి : కమ్యూనిస్టు యోధుడు ఈశ్వరరెడ్డికి అనిఅనంతపురం జిల్లా సీపీఎం కార్యదర్శి వి రాంభూపాల్ శుక్రవారం జీ.ఎర్రగుడిలోని ఆయన స్మారక స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు.

పత్తికొండ రూరల్: దివంగత మాజీ ఎమ్మెల్యే ఈశ్వరరెడ్డి,కాపలనిర్మూలన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు టి.షడ్రక్‌ల వర్ధంతి శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించారు.

ప్రతి పక్షాల విష ప్రచారం నమ్మొద్దు



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవి

అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి

జన్మభూమి కమిటీల పేరుతో టీడీపీ అనుకూలమైన వారికి మాత్రమే పథకాలు అందించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ లబ్ధి పొందుతున్నారని తెలిపారు. దీనిని టీడీపీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. వారెన్ని కుట్రలు చేసినా ప్రయోజనం లేదని, వచ్చే ఎన్నికల్లోనూ ప్రజలు తమను ఆదరిస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కంగాటి వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, జగన్నాథరెడ్డి, నాగేష్, రామచంద్ర, ఎంపీటీసీ సభ్యుడు రాజు, హనుమంత రెడ్డి, సుధాకరరెడ్డి, సత్యప్ప పాల్గొన్నారు.

చంద్రబాబు వెంటే కరువు

- ఎంపీ గోరంట్ల మాదవ్



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందిస్తున్న ఎంపీ గోరంట్ల మాదవ్

ఎమ్మిగనూరుటౌన్: ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ప్రాజెక్టులపై యుద్ధ భేరిఅంటూ సందర్శకు బయలుదేరిన వెంటనే వర్షాలు కురవడం మానేశాయని, దీంతో కరువు ఛాయలు వచ్చే ప్రమాదం ఉందని హిందూపురం ఎంపీ గోరంట్ల మాదవ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని ఆయన నివాసంలో కలిసి తన సోదరుడి కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. అంతకు మునుపు ఎంపీ విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబునాయుడు ఎక్కడ అడుగు పెడితే అక్కడ వర్షాలు కురవని పరిస్థితి ఉందన్నారు. వర్షాలు కురవకపోవడంతో నేటికి రైతులు పంటల సాగుకు విత్తనం కూడా వేసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందువలన రైతుల బాగుకోరుకొని చంద్రబాబు తన యాత్రను వెంటనే నిలిపివేయాలన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా బ్యాంక్ అకౌంట్లకే జమ చేస్తూ దేశంలోనే ఆదర్శవంతమైన పాలన కొనసాగిస్తున్న ఘనత తమ సీఎం వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. ఎన్నికల్లో రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాల్లో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

రూ.2.5 కోట్లతో ఏబీసీ కెనాల్‌కు మరమ్మతులు



మరమ్మతు పనులు పరిశీలిస్తున్న డీఈ మంజునాథ్

చిప్పగిరి: రూ.2.50 కోట్లతో ఏబీసీ కెనాల్‌కు చేపట్టిన మరమ్మతు పనులు శరవేగంగా సాగుతున్నాయని డీఈ మంజునాథ్ తెలిపారు. హెచ్ఎల్‌సీ కాలువ కు నీటి విడుదల అవుతుండడంతో కెనాల్‌లో పూడిక తీత పనులతో పాటు వివిధ మరమ్మతు పనులను ప్రభుత్వం చేపట్టింది. మరమ్మతు పనులను డీఈ శుక్రవారం పరిశీలించారు. పనుల్లో ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.

ఎమ్మెల్యేకు టీటీడీ పురోహితుల ఆశీర్వాదం



ఎమ్మెల్యేను ఆశీర్వదిస్తున్న ఆనందతీర్థ ఆచార్యులు

ఎమ్మిగనూరుటౌన్: తిరుమల తిరుపతి దేవస్థాన స్పెషల్ ఆఫీసర్ ఆనందతీర్థచార్యస్వామి శుక్రవారం ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. పూలమాల, శాలువా కప్పి ఎమ్మెల్యే దంపతులను సత్కరించి స్వామి వారి ప్రసాదాలను అందించారు. మంత్రోచ్ఛరణలతో ఆయురారోగ్యాలతో వుండాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో స్థానిక అర్చకులు రఘునందన్‌స్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు మురహరిరాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అంతకు మునుపు స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో తిరుపతి నుంచి మంత్రాలయంకు తీసుకెళుతున్న శ్రీవేంకటేశ్వరస్వామి అమ్మవారి, ఉత్సవ విగ్రహాలకు ఆనందతీర్థాచార్యులు ప్రాతఃకాలపూజ చేశారు.

ఎమ్మెల్యేకు సత్కారం

వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు అత్యుత్తమ సేవలందించేలా సహకార శాఖ కృషి చేస్తుందని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అన్నారు. గోనెగండ్ల సింగిల్ విండో అధ్యక్షుడిగా 10సంవత్సరాల 6నెలల పాటు పని చేసిన కాశీవిశ్వనాథ్‌రెడ్డి శుక్రవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి సత్కరించారు. తనకు సుదీర్ఘకాలం పదవిలో స్థానం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

మూడు దుకాణాల్లో చోరీ

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని దైవందిన్నె గ్రామంలో గురువారం అర్ధరాత్రి బస్టాండ్ సమీపంలోని మూడు దుకాణాల్లో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన బాల్‌రెడ్డి, నరసింహగౌడ్, జయమ్మల దుకాణల షట్టర్లను తొలగించి చోరీకి పాల్పడ్డారు. జయమ్మ ఫ్యాన్సీ షాప్‌లో రూ.25 వేల నదగు, బాల్‌రెడ్డి షాప్‌లో రూ.8 వేల విలువ చేసే సిగిరెట్లు, ఇతర వస్తువులు చోరీకి గురికాగా, మరోవ్యక్తి షాప్‌లో ఏమి లేకపోవడంతో వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు రూరల్ పోలీసులుతెలిపారు.

తల్లీబిడ్డ ఆరోగ్యానికి 'సంపూర్ణ పోషణ'



కృష్ణగిరిలో గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ పోషణ కిట్లు అందజేస్తున్న దృశ్యం

కృష్ణగిరి: తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉండాలనే ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేస్తోందని ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, ఐసీడీఎస్ సీడీపీఓ లూక అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వారు గర్భిణులకు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విశ్వమోహన్, మండల కో–అప్షన్ మెంబర్ నక్కషాలు, ఎంపీటీసీ సభ్యురాలు అంకాల మహాలక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

నందవరం: శిశువుకు తల్లిపాలు తాగించడం శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుచరిత అన్నారు. మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఆర్డీటీ సంస్థ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలు చేపట్టారు. గర్భిణులు, బాలింతలు, మహిళలకు తల్లి పాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆస్పరి: మండలంలోని కై రుప్పల గ్రామంలో సీడీపీఓ నిర్మలాదేవి ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం గర్భిణులు, బాలింతులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ పద్మావతి పాల్గొన్నారు.